


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 146 | ఆదివారం 1 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 146 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 SUNDAY february 2026 PAGES : 8 Rs :2-00


## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ.. గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర



అమరావతి: ఏపీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు పర్యావరణ హిత ఇ-సైకిళ్లను భారీ రాయితీపై అందిస్తోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. పర్యావరణ హితమైన కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.రూ.10 వేల సబ్సిడీ.. రూ.25 వేలకే సైకిల్ ఇ-మోటరాడ్స్ అనే సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ-సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ-మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది.సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ-సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. "ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని పేర్కొన్నారు. ఇ-సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

### శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక

### కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె: అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



ముంబై,: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బుల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## గనులు, భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా శ్రీనివాస్



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 31:బాపట్ల జిల్లాకు నూతన జిల్లా గనులు, భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జి. శ్రీనివాస్ నియమితులయ్యారు. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా గనులు, భూగర్భ శాస్త్ర కార్యాలయంలో అసిస్టెంట్ జియాలజిస్ట్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జి. శ్రీనివాస్ బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధితో పాటు ఖనిజ వనరుల సంరక్షణ, అక్రమ తవ్వకాల నియంత్రణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జి. శ్రీనివాస్ బాపట్లలోని డిఎం జిఓ కార్యాలయంలో శనివారం విధులు చేపట్టారు.

## ఇంటి గోడపై నోటీసు అతికించడమా?: జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ

### విచారణకు హాజరు కావడానికి చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదన్న కేసీఆర్

### నోటీసు అంటించడం ద్వారా గౌరవానికి భంగం కలిగించారని పేర్కొన్న కేసీఆర్

### బాధ్యతాయుత పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు సహకరిస్తానన్న కేసీఆర్



హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేఖ రాశారు. విచారణకు హాజరయేందుకు తనకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదని ఆ లేఖలో పేర్కొన్నారు. నంది నగర్‌లోని తన ఇంటికి నోటీసు అంటించడం ద్వారా తన గౌరవానికి భంగం కలిగించారని పేర్కొన్నారు. బాధ్యతా యుత పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు సహకరిస్తానని అన్నారు. ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధమని తెలిపారు. నందినగర్‌లో తన నివాసం గోడపై నోటీసు అతికించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని లేఖలో పేర్కొన్నారు. 65 ఏళ్లు దాటిన వారిని వారి నివాసం వద్దనే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు.తన ప్రస్తుత నివాసం ఎర్రవల్లిలో ఉందని, అక్కడే విచారించాలని ఆ లేఖలో స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని, నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్‌లోని చిరునామాకు, సెక్షన్ 160 నోటీసులకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చోట విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం చెబుతోందని అన్నారు.ఇక, హరీశ్ రావుకు నోటీసుల విషయంలో పోలీసులు రెండు నాల్కల ధోరణి పాటిస్తున్నారని ఆ లేఖలో విమర్శించారు. పోలీసుల తీరు కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని కేసీఆర్ అన్నారు. నంది నగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని కేసీఆర్ స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో ఇచ్చిన నోటీసులను తాను విస్మరించవచ్చుని, కానీ బాధ్యతాయుత పౌరుడిగా విచారణకు హాజరవుతానని అన్నారు.భవిష్యత్తులో నోటీసులన్నింటినీ ఎర్రవల్లిలోని తన చిరునామాకే పంపించాలని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోని 'వీడీ మూర్తి' కేసు తీర్పును లేఖలో కేసీఆర్ ప్రస్తావించారు. పోలీసుల చర్యలు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

### పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం: తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా

### ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్




హైదరాబాద్:మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందిన గర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ప్రతి ఇంట్లో చిరునవ్వును చూడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే ఎం ఎం. కొండయ్య

రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 31:
ప్రతి ఇంట్లో చిరునవ్వును చూడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం. కొండయ్య అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాలతో మండలంలోని దేశాయిపేట పంచాయితీ ఆణుమల్లిపేట, వేటపాలెం గ్రామంలోని పోలేరమ్మ టెంపుల్ దగ్గర, చీరాల మున్సిపాలిటీ 13వ వార్డు థామస్ పేట నందు, చీరాల మండలం దేవినూతల గ్రామంలో శనివారం కూటమి నాయకులతో కలిసి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి పింఛన్ల నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రన్న మీ ఇంటికి నన్ను పంపారు మీకు ఒక రోజు ముందుగా పెన్షన్ ఇస్తున్నామని, ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఒకటవ తేదీ పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అవ్వ తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఒకటవ తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే 31వ తారీకు పింఛన్లు పంపిణీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో చీరాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా మన నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రాంతాలను అభివృద్ధి ప్రాంతాలుగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తుందని, నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్తున్నామని, మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి జరుగుతుందన్నారు. అదేవిధంగా



నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో రన్నర్‌గా నిలిచిన వేటపాలెం జట్లు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 31:ఈ నెల 29, 30 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ బాపట్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో అండర్ -17 బాల బాలికల కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో వేటపాలెం మండలంకు చెందిన బాలికల కబడ్డీ టీం, బాలుర వాలీబాల్ టీం ద్వితీయ స్థానం సాధించి రన్నర్స్ ట్రోఫీలు అందుకున్నారని మండల కోఆర్డినేటర్ దేవబిక్షం తెలియజేశారు. కబడ్డీ టీంలోని క్రీడాకారిణులందరూ వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందినవారవడం విశేషమన్నారు. టీం సభ్యులైన గాయత్రి, వైష్ణవి, హిమబిందు, రోజా, వర్షిత, నాగ దుర్గ, సౌమ్య, బుజ్జి లకు జిల్లా విద్యాశాఖ అధికారి డి. శ్రీనివాస సింగ్ ట్రోఫీ, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో జిల్లా కేంద్రంలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, జిల్లాలోని ఎంపిక కాబడిన క్రీడాకారులందరూ శిక్షణ శిబిరంలో పాల్గొనాలన్నారు. మండల ఎంఈఓలు, హెచ్ఎం డి. సరోజిని, పిడి జె. శ్రావణి, స్టాప్ సెక్రటరీ కె. సోమశేఖర్, యు. వేణుగోపాలరావు, మండలంలోని టీచర్స్, విద్యార్థులకి అభినందనలు తెలిపారు.



# పేదలకు అండగా ప్రభుత్వం ఉంది

## పేదలకు అండగా ప్రభుత్వం ఉంది: శ్రీనిధి ద్వారా రూ.15.41 కోట్ల మెగా చెక్కు పంపిణీ



రాయల్ జర్నలిజం (కర్లపాలెం) జనవరి 31 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు, సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయం--2లో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు నగదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సమాజంలో గౌరవంగా జీవించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పింఛన్లను అందిస్తోందని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,83,463 మంది లబ్ధిదారులకు రూ.78,28,41,000 విలువైన పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కర్లపాలెం మండలంలో 7,735 మందికి రూ.3,33,74,000 పింఛన్ సొమ్ము అందజేస్తున్నట్లు వివరించారు. వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులు లేళ్ల యానదమ్మ, ఐ.శంకర, సి.వెంకయమ్మల ఇళ్లకు కలెక్టర్ స్వయంగా వెళ్లి వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందజేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ సొమ్మును ఎలా వినియోగించుకుంటున్నారో వివరాలు తెలుసుకున్నారు.వెంకయమ్మ గుండెజబ్బుతో బాధపడుతూ ఆపరేషన్ అవసరం ఉందని చెప్పడంతో తక్షణమే వైద్యాధికారులను పిలిపించి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. శంకర తనకు సొంత ఇల్లు లేదని తెలియజేయడంతో ఇంటి స్థలం కేటాయించి పీఎం ఏవై పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడిని



తప్పనిసరిగా బడికి పంపించి చదివించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామంలో హెల్త్ క్లినిక్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని, గిరిజనులకు ఇండ్లు మంజూరు చేయాలని, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని వచ్చిన వినతులను నోట్ చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న గోకుల్ షెడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1,730 మంది మహిళా సభ్యులకు శ్రీనిధి ద్వారా రూ.15 కోట్ల 41 లక్షల విలువైన మెగా చెక్కును జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం శ్రీలక్ష్మి, తహసిల్దార్, ఎంపీడీఓ, డీఆర్‌డీఏ, డ్వామా సిబ్బంది, తాండ్ర సాంబశివరావు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రూప్-2కు సెలెక్ట్ అయిన రవీంద్రకు సత్కారం



రాయల్ జర్నలిజం (ఒంగోలు), జనవరి 31:
ఒంగోలులోని ప్రకాశం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదివిన మోటుకూరి రవీంద్ర బాబు గ్రూప్ -2కు ఎంపికై మున్సిపల్ కమిషనర్‌గా సెలెక్ట్ అయిన సందర్భంగా గ్రంథాలయ సంస్థ తరపున చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి, కార్యదర్శి జివి. శివారెడ్డి శనివారం లైబ్రరీలో వీరేంద్ర బాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరేంద్ర బాబు మాట్లాడుతూ ఒంగోలు గ్రంథాలయంలో పుస్తకాలు చదివి జాబ్ రావడం జరిగిందని, నాకు ర్యాంక్ రావడానికి గ్రంథాలయ సిబ్బంది, అధికారుల సహకారం ఎంతో ఉందని, తన మొదటి జీతంలో రూ.10 వేలు ఒంగోలు గ్రంథాలయ అభివృద్ధికి అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ, గ్రంథాలయ సిబ్బంది, స్టూడెంట్స్. పాఠకులు పాల్గొని రవీంద్రబాబుకు అభినందనలు తెలియజేశారు.

# అమరావతి రాజధానిపై ప్రజల్లో చైతన్య అవసరం

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 31:
అమరావతి రాజధానిపై ప్రజల్లో చైతన్య అవసరం అని నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఊరూరా జనవిజ్ఞానం, నవ్యాంధ్ర చైతన్య వేదిక ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ముత్తాయపాలెంలో గ్రామస్థాయిలో అమరావతికి శుభోదయం నవ్యాంధ్రకు నవోదయం కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి గురజాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. అనంతరం నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని ప్రజా రాజధానిగా రూపుదిద్దుకోవాలని, అందుకు అందరం స్వాగతించాలన్నారు. ఈ సమయంలో ఇంకా రాజధానిపై కొన్ని పార్టీలు, కొందరు మేధావులు గందరగోళాలు సృష్టించడం ఆపివేయాలని ఆయన కోరారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 12 సంవత్సరాలైన అనేక ఒడిదుడుకులు, అయోమయాలు, గందరగోళాలు తర్వాత 2025లో ప్రారంభమై 2026లో కొనసాగుతున్న అమరావతి రాజధాని నిర్మాణాలకు అందరం అభినందనలు తెలియజేద్దామన్నారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం 12 ఏళ్లుగా రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. 1631 రోజులు రైతుల నిరసన దీక్షలు అయిదేళ్లు పరిస్థితి అయోమయంగా అయిందన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో వేగంగా రాజధాని శాశ్వత భవనాలు, రహదారులు, నిర్మాణాలు జరుగుతున్న వేళ సంతోషించాల్సింది పోయి, రకరకాల మాటలతో విషం చిమ్మడం సరైంది కాదని కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి త్వరలో చట్టబద్ధత కావాలని, 2028 నాటికి తొలిదశ రాజధాని నిర్మాణాలు పూర్తి కావాలని, నేటి కూటమి ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లు విజయవాడ గుంటూరు మధ్యలో అమరావతి అన్ని కలిపి ఒక గ్రాండ్



క్యాపిటల్ గా రూపొందాలి. ఉత్తర ప్రాంతాలలో ప్రజలు వచ్చి హైదరాబాదులో వలె అమరావతిలో నివసించేటువంటి విధంగా రాజధాని అమరావతి అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని కోట వెంకటేశ్వర రెడ్డి ఆకాంక్షించారు. అదేవిధంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి అన్ని ప్రాంతాల్లో, అన్ని జిల్లాల్లో జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. కేశవులు, శ్రీదేవి దంపతులు, పాఠశాల ఉపాధ్యాయులు బి. విజయలక్ష్మి, జీ. వంధనకుమారి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్పర్సన్ కర్రి. అరుణ, వీర్లంకయ్య, బాబులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు చీరాలలో సంఘం శరణం గచ్చామి ఉచిత నాటక ప్రదర్శన

రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 31:
డా. బిఆర్. అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోషియేషన్, ఏపీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమిచే భారతరత్న, ప్రపంచ మేధావి, అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి డా. బీఆర్. అంబేద్కర్ జీవిత లక్ష్యం, ఆశయాలపై కళారూపమైన సంఘం శరణం గచ్చామి ఉచిత నాటక ప్రదర్శన ఫిబ్రవరి ఒకటవ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు చీరాలలోని అంబేద్కర్ భవన్ నందు జరుగుతుందని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6309088425, 9849763962 ఫోన్ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు.

# ఒకటో తేదీకి ముందే పెన్షన్లు... పేదల ఇళ్లలో పండగ

## రూ.3.86 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం (కారంచేడు) జనవరి 31: రాష్ట్ర ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణానికి పటిష్టమైన పునాది వేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.
శనివారం కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఏలూరి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుమారు ఎనిమిది గంటల పాటు విస్తృతంగా పర్యటించి రూ.3.86 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు



శంకుస్థాపనలు, భూమి పూజలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.
పెన్షన్లతో పేదల ఇళ్లలో పండగ వాతావరణం
ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మొదటి తేదీకి ముందురోజే పెన్షన్లను అందజేయడం ద్వారా పేదల ఇళ్లలో పండగ వాతావరణం నెలకొల్పామని, గతంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము రెట్టింపు కావడం పేదలకు నిజమైన భరోసాగా మారిందన్నారు.
వైసీపీ పాలన అభివృద్ధికి బ్రేక్
గత వైసీపీ పాలన ఐదేళ్లు రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా వెనక్కి నెట్టిందని ఎమ్మెల్యే ఏలూరి విమర్శించారు.
జగన్ అహంకారపూరిత పాలన వల్ల వ్యవస్థలు క్షీణించాయని, అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.

చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణం
సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల భాగస్వామ్యంతో అద్భుత రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం సస్యశ్యామలం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
గ్రామాల వారీగా అభివృద్ధి పనులు
కొడవలివారిపాలెం గ్రామంలో
- రూ.2.25 కోట్లతో ఆర్ అండ్ బీ రహదారి
- రూ.70 లక్షలతో మిషన్ పనులు



- రూ.30 లక్షలతో సీసీ రోడ్డు

మొత్తం రూ.3.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
కేశవరప్పాడు గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ.29 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్, అలాగే రూ.12 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
స్వర్ణపాలెం గ్రామంలో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.
సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
ఈ సందర్భంగా 13 మంది లబ్ధిదారులకు రూ.7.95 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. ఇంకొల్లుకు చెందిన కరణం హరిబాబుకు రూ.5 లక్షల గ్రాజ చెక్కు అందించారు.
ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే
పర్యటనంతా ఎమ్మెల్యే ఏలూరి ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.
ప్రతి ఇంటికి ప్రగతి, ప్రతి కుటుంబానికి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని మరోసారి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మాలంపాటి సత్యనారాయణ, ఈడబ్ల్యూఐడీ డైరెక్టర్ శ్రీహరి, నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరుగుల వీరుడు ప్రదీప్ నాయుడు: ప్రతిభావంతుడికి కరువైన ప్రభుత్వ గుర్తింపు

రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 31:
మండలంలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పరుగుల వీరుడు రాయిడి ప్రదీప్ నాయుడు దేశవిదేశాల్లో నిర్వహించిన పలు పరుగు పందాల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చిన ప్రతిభావంతుడు. అత్యంత సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన అసాధారణమైన పట్టుదలతో క్రీడా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రదీప్ నాయుడు ప్రతిరోజూ ఉదయం నాలుగు గంటలకే లేచి ఇసుక మైదానంలో తన పరుగుల సాధనను ప్రారంభిస్తారు. రోజుకు రెండు గంటలకు పైగా ఉదయం, సాయంత్రం కఠోర శిక్షణ తీసుకుంటూ లక్ష్యాన్ని సాధించాలనే తపనతో నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ కఠిన సాధనకు తగ్గట్టుగానే ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరుగు పందాల్లో పాల్గొని అనేక పతకాలు,



మెడల్స్, ప్రశంసా పత్రాలు సాధించారు. పలు ప్రభుత్వ, క్రీడా అధికారుల చేతుల మీదుగా ప్రతిభా అవార్డులు, సత్కారాలు అందుకున్నప్పటికీ నేటికీ ఆయనకు తగిన స్థాయిలో ప్రభుత్వ గుర్తింపు లభించకపోవడం బాధాకరం. తన ప్రతిభను నిరూపించుకున్నప్పటికీ ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల మరింత ముందుకు వెళ్లే అవకాశాలు పరిమితమవుతున్నాయని క్రీడాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రదీప్ నాయుడులోని క్రీడా స్ఫూర్తిని, ప్రతిభను గుర్తించి, తగిన ఆర్థిక సహాయం, క్రీడా ప్రోత్సాహక పథకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆయనను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తేనే రాష్ట్రానికి, దేశానికి మరింత క్రీడా వైభవం తీసుకురాగలమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అసాధారణమైన పట్టుదల, నిరంతర కృషితో తన కలలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్న ఈ పరుగుల వీరుడు ప్రదీప్ నాయుడుకు ప్రభుత్వం నుంచి తగిన న్యాయం జరగాలని తోటి క్రీడాకారులు, ఇటువంటి క్రీడా స్ఫూర్తి ఉన్న వ్యక్తి పందిళ్ళపల్లి గ్రామంలో ఉండటం ఈ గ్రామానికి వన్నెతెచ్చినట్లుని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

## బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి టి పరంధామ రెడ్డి




రాయల్ జర్నలిజం బాపట్ల జనవరి 31:
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి టి పరంధామ రెడ్డి అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా బాపట్ల జిల్లా రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించేందుకు హెల్మెట్ అవగాహన ర్యాలీ కార్యక్రమం బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి జండా ఊపి ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ జి రామాంజనేయులు, జిల్లా రవాణా శాఖ అధికారి టి. పరంధామ రెడ్డి. ఈ ర్యాలీ పట్టణం లోని పాత బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా అడిషనల్ రెసిపీ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి చక్ర వాహనదారులు సురక్షితంగా ప్రయాణం చేయాలంటే హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి పనుందామా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చాలామంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించిపోవడం వలన తలకు తీవ్ర గాయాల పాలై గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ తనిఖీ అధికారి డి.బి.వి రంగారావు, ప్రసన్నకుమారి, చీరాల మోటార్ వెహికల్ తనిఖీ అధికారి సురేష్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ తనకి అధికారి కిషోర్, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# రావిపాటి మోహనరావు సేవలు అభినందనీయం




**రాయల్ జర్నలిజం బాపట్ల జనవరి 31**
పంచాయతీ రాజ్ శాఖ లో 39 సంవత్సరాలు పనిచేసి బాపట్ల మండలం లో అసిస్టెంట్ ఇంజనీర్ గా శనివారం పదవీవిరమణ చేసిన రావిపాటి మోహనరావు అభినందనీయుడని ఏయంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం బాపట్ల ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ఏఇ మోహనరావు పదవీవిరమణ సభ లో శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోహనరావు తన ఉద్యోగ ప్రస్థానం లో అంకిత భావంతో పని చేశారని, అనేక గ్రామాల్లో రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మాణం లో గుత్తేదారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ బిల్లులు మంజూరు లో జాప్యం లేకుండా అందరి మన్ననలు పొందారని , ఇంజనీరింగ్ అసిస్టెంట్లను తన కుటుంబ సభ్యులు లాగా చూసుకుని,పని లో వారికి చక్కటి నైపుణ్యం తో శిక్షణ ఇచ్చి మంచి టీమ్ ని తయారు చేసిన ధన్యులని అని ఏయంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి కొనియాడారు.బాపట్ల మండలం యంపిపి చిన్న పోతుల హరిబాబు మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తూ గ్రామ సచివాలయాల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన మోహనరావు సేవలు ప్రశంసనీయమని చెప్పారు.ఎంపిడిఓ బి. బాబు రావు అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజన్ బాబు, ముక్కామల సాంబశివరావు, బాజీ, వర్మ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామారావు, రాంబాబు, ప్రసాద్, రాజన్న, డిప్యూటీ ఎంపిడివో లు పల్నాటి శ్రీరాములు, జి.రామకృష్ణ, జున్ను మరియమ్మ,పరిపాలన అధికారులు చక్రధరరావు, రజని, అసిస్టెంట్ ఇంజనీర్లు రమేష్, గోవర్ధన్ బాషా ,పులివర్తి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు. మోహన రావు,వాసవి దంపతులను బాపట్ల మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఘనంగా సత్కరించారు.

# పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి బాపట్ల సేవా సేతు వెబ్ సైట్

రాయల్ జర్నలిజం బాపట్ల జనవరి 31:
పి4 స్ఫూర్తితో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి బాపట్ల సేవా సేతు వెబ్ సైట్ ను రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, వెల్లడించారు. బాపట్ల సేవా సేతు వెబ్ సైట్ అమలు తీరుపై శనివారం స్థానిక కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించారు. చీరాల బిసి బాలికల వసతి గృహంలోని విద్యార్థినీల కొరకు కొనుగోలు చేసిన 18 బెడ్ రోల్స్ విరాళంగా ఇస్తూ రసీదును సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారిణి కి కలెక్టర్ అందజేశారు. రూ.14,400 విలువచేసే బెడ్ రోల్స్ వసతి గృహానికి చేరతాయన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, స్ఫూర్తి నింపడానికే ప్రథమంగా నేనే స్వయంగా విరాళం ఇచ్చానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పి4 ను స్ఫూర్తిగా తీసుకుని వసతి గృహాలకు దాతలకు వారధి నిర్మించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. దాతలు పెద్ద స్థాయిలో అందించే సహాయం, సేవలను క్రమ పద్ధతిలోకి తీసుకురావడం, పారదర్శకంగా ఈ ప్రక్రియను సాగించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇందు కొరకు ఝుజూఫ్శ్రీఖ.జూ91.ఎశీఎ పేరుతో వెబ్ పోర్టల్ రూపకల్పన చేశామన్నారు. విరాళాలు ఇచ్చే దాతలను సహాయం పొందే వసతి గృహాలకు అనుసంధానిస్తూ వెబ్ పోర్టల్ పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు 491 రకాల వస్తువులు, అవసరాలను గుర్తించి వెబ్ సైట్ లో నిక్షిప్తం చేశామన్నారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి జిల్లాలోని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమ విరాళాలను వస్తు రూపంలో అందించవచ్చన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా వెబ్ పోర్టల్ ద్వారా బాపట్ల సేవా సేతు పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. వెబ్ సైట్ లోకి వెళ్ళగానే స్పష్టమైన సమాచారం తెలుస్తోందన్నారు. ఆసక్తిగా ఉన్నవారు క్షేత్రస్థాయిలో ఆ సమస్యల పరిష్కారానికి వస్తు రూపంలో విరాళాలను అందించడానికి మార్గం సులభతరం చేశామన్నారు. దాతలు అందించే విరాళాలు పక్కదారి పట్టకుండా, అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా వెబ్ సైట్ ను రూపకల్పన చేశామన్నారు. నేరుగా నగదు ఇవ్వడం లేదన్నారు. దాతలు



ఇచ్చిన విరాళాలకు సంబంధిత అధికారి ధ్రువీకరణ పత్రం వెబ్సైట్లో ఉంచుతారన్నారు. సంబంధిత శాఖ జిల్లా అధికారి వాటిని పరిశీలించి ధ్రువకరిస్తూ ఫోటోలు అందులో నిక్షిప్తం చేస్తారన్నారు. దాతలు అందించిన వాటిని ఎలా వినియోగిస్తున్నారో మూడు నెలలకు ఒకసారి ఫోటోలు వెబ్ సైట్ లో పొందుపరచాల్సి ఉందన్నారు. దీంతో అక్రమాలు పూర్తిగా అరికట్టగలమన్నారు. దాతల సేవలకు భరోసా ఉంటుందని వివరించారు. జిల్లా ప్రజల సంక్షేమ కొరకు చేపట్టిన కార్యక్రమాన్ని సమర్థంగా ముందుకు తీసుకువెళ్లడానికి అందరూ సహకరించాలన్నారు.సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి సత్యనారాయణ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల పాల్గొన్నారు.

# ఒక్కొక్కరికి నెలకు రూ.10 వేలు అదనంగా జీతం




అమరావతి :ఏపీ ప్రభుత్వం వైద్యారోగ్య శాఖలో నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులకు తీపికబురు చెప్పింది. మొత్తం 1560 మందికి 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి టైమ్ స్కేల్ అమలుతో 2023 -2024లో తగ్గిన సంగతి తెలిసిందే. అయితే కోర్టు తీర్పుతో పాటుగా ఇతర కారణాలతో వీరందరికి పూర్తి వేతనం ఇవ్వడంతోపాటు అరియర్స్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి ఏటా రూ.21.51 కోట్ల అదనపు భారం పడుతోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఒప్పంద ఉద్యోగులకు తీపికబురు చెప్పింది. మొత్తం 1,560 మందికి 100 శాతం గ్రాస్ శాలరీ వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2001-2002 మధ్య వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో 1,560 మంది ఒప్పంద ఉద్యోగులు నియమితులయ్యారు. తాజాగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం వీరందరికి 100 శాతం గ్రాస్ శాలరీ (జీతం, డీఏ, హెచ్ఆర్ఏతో కలిపి) అమలు చేస్తారు. వీరందరి జీతాలు టైమ్ స్కేల్ అమలుతో 2023 సెప్టెంబర్ నుంచి 2024 మార్చి వరకు మధ్య తగ్గాయి. అయితే ఏపీ కోర్టు తీర్పుతో పాటుగా ఇతర కారణాలతో వీరందరికి పూర్తిగా వేతనం ఇవ్వడంతో పాటుగా అరియర్స్ కూడా చెల్లించాలని నిర్ణయించారు.2023 సెప్టెంబరు 14 నుంచి ఈ నిబంధన అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం రూ.16,45,41,361 బకాయిలు.. 2023 సెప్టెంబరు 14 నుంచి 2024 మార్చి 31 వరకు చెల్లిస్తారు. ఏపీ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో ఏటా రూ.21,51,36,724 అదనపు భారం పడుతుంది అంటున్నారు. 100శాతం గ్రాస్ శాలరీ వర్తింపజేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఏపీపీఎంఎస్ఈడబ్ల్యూఏ (ఏపీ పారామెడికల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సర్వీసెస్ అసోసియేషన్) హర్షం వ్యక్తం చేసింది. తమ సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ ధన్యవాదాలు తెలిపారు.ఇదిలా ఉంటే.. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రతీ ఉద్యోగికి సగటున నెలకు సుమారు రూ.10 వేలు అదనంగా వేతనం అందుతుందని చెబుతున్నారు. ఇటు తెలంగాణలో కూడా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మధ్యవర్తులు, ఏజెన్సీల ప్రమేయం లేకుండా ఏప్రిల్ నుంచి ఉద్యోగుల జీతాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయించింది.. మొత్తం 5 లక్షల మంది వరకు లబ్ధిపొందనున్నారు.

**కార్మికులకు ఊరట**

మరోవైపు ఏపీ ప్రభుత్వం పొరుగు సేవల కార్మికులకు శుభవార్త చెప్పింది. 2024 డిసెంబరు 9 నుంచి 18 వరకు పొరుగు సేవల కార్మికులు చేసిన సమ్మె కాలాన్ని సెలవుగా(లీవ్) పరిగణించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మొత్తం 13 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లోని ప్రజారోగ్య, ప్రజారోగ్యేతర విభాగాల్లో ఈ కార్మికులు పనిచేస్తున్నారు. కార్మిక సంఘాలు.. సమ్మె కాలానికి సెలవు రోజుల్లో కార్మికులు విధులకు హాజరు కావాలన్న అధికారుల షరతుపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఆ సమ్మె కాలాన్ని సెలవుగా పరిగణించాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకు ంది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పురపాలకశాఖను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రహదారి భద్రత పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి



**రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 32:**

విద్యార్థి దశ నుంచే విద్యార్థులు రహదారి భద్రత పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ వారు స్థానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో రహదారి భద్రత పై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అభినందించి సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తద్వారా విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడం తో పాటుగా వారి తల్లి తండ్రులకు కూడా రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించ గలుగుతారన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడితే విద్యార్థులు మంచి భవిష్యత్తు ను కోల్పోతారని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారి భద్రత పై నిర్వహించిన వ్యాస రచన లో ప్రతిభ కనబరిచిన ఎన్.స్నిగ్ధ(ప్రథమ స్థానం,9 వ తరగతి), కె.సౌందర్య (ద్వితీయ స్థానం, 9 వ తరగతి ), బి. సింధు(తృతీయ స్థానం, 9 వ తరగతి)మరియు పి. దీక్షిత (కన్సోలేషన్ బహుమతి, 6 వ తరగతి) లను కలెక్టర్ అభినందించి సర్టిఫికెట్ లను ప్రదానం చేశారు. రహదారి భద్రత లో సేవలందించిన మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్ సైకాలజిస్ట్ పి.శ్రీమన్నారాయణ లను కలెక్టర్ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిషోర్ బాబు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట పద్మావతి, అధ్యాపకురాలు ఎన్. శివ పార్వతి పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం ఉంది

రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 31 :

ప్రతి నెల ఒకటిన పేదలకు సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ .వి. వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం కర్లపాలెం మండలం, నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయము 2 నందు ప్రారంభించి అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటిన పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. నిరుపేదలు వయసు నిండిన వారు సమాజంలో అందరిలాగా జీవించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తుందని తెలిపారు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ ను నగదుగా లబ్ధిదారులకు అందజేశారు. వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారురాలైన లేళ్ల యాన దమ్మ, ఐ. శంకర, సి.వెంకయమ్మ లకు కలెక్టర్ నేరుగా వారి ఇండ్ల వద్దకు వెళ్లి వితంతు పింఛన్, వృద్ధాప్య పింఛన్ అందజేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ సొమ్ము ను ఎలా వినియోగించుకుంటున్నారనివారిని అడిగి తెలుసుకున్నారు. వెంకయమ్మ గుండె జబ్బుతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవాలని, చెప్పడంతో తక్షణమే వైద్యాధికారులను పిలిపించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.శంకర తనకు సొంత ఇల్లు లేదని చెప్పడంతో ఇంటి స్థలం కేటాయించి, పి యం ఏఐవైఎఫ్ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు గ్రామం నందు నిర్వహించిన గ్రామసభ లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పిల్లలను బడికి పంపించి చదివించాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ఈ గ్రామం నందు హెల్త్ క్లీనిక్ నిర్మాణం దశలో ఉందని దాన్ని పూర్తి చేయాలని, గ్రామంలో ఉన్న గిరిజనులకు ఇండ్లు మంజూరు చేయాలని గ్రామంలోని విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని వాటిని మార్చి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంటనే స్పందించి మీరు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అధికారులు పరిశీలించి ఈ



గ్రామ సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు . అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామస్థాయిలో చేపడుతున్న గోకుల్ షెడ్, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి గ్రామంలోనూ ఇంకుడు గుంతలు ప్రతి కుటుంబం తవ్వుకునేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.ఈసందర్భంగా జిల్లాలోని 1730 సభ్యులకు శ్రీనిధి ద్వారా రూ. 15 కోట్ల,41 లక్షల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డి ఓ.పి. గ్లోరియా డిఆర్ డిఏ పి డి సింగయ్య, మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పౌర సరఫరాల సంస్థ డి యం. శ్రీలక్ష్మి, తహసిల్దార్, ఎంపిడిఓ,డిఆర్డీఏ, డ్వామా సిబ్బంది,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో విద్యార్థులకు గుడ్‌న్యూస్.. అమరావతికి మరో ప్రఖ్యాత విద్యాసంస్థ, రూ. 1000 కోట్లతో..!



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి వచ్చేందుకు పరిశ్రమలు, ప్రముఖ విద్యా సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇప్పటికే పలు విద్యాసంస్థలు అమరావతిలో ఏర్పాటు కాగా.. తాజాగా ప్రఖ్యాత విద్యా సంస్థ బిట్స్ పిలానీ తన నూతన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. మందడం, వెంకటపాలెం గ్రామాల రెవెన్యూ పరిధిలో.. 70.011 ఎకరాల్లో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు సీఆర్డీఏతో భూ విక్రయ ఒప్పందం జరిగింది. రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న బిట్స్ యూనివర్శిటీకి గోవా, హైదరాబాద్, దుబాయ్‌లో క్యాంపస్‌లు ఉన్నాయి.ఏపీ రాజధాని అమరావతి విద్యా హబ్‌గా మారే దిశగా మరో ముందడుకు పడింది. మరో ప్రతిష్టాత్మక యూనివర్సిటీ బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్ పిలానీ).. తన కొత్త క్యాంపస్‌ను అమరావతిలో ఏర్పాటు చేయనుంది. అందులో భాగంగా సీఆర్డీఏ, బిట్స్ పిలానీ మధ్య శుక్రవారం (జనవరి 30) భూ విక్రయ ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం మందడం, వెంకటపాలెం గ్రామాల రెవెన్యూ పరిధిలో.. 70.011 ఎకరాల్లో క్యాంపస్ ఏర్పాటు చేయనుంది బిట్స్. మందడం సబ్ రిజిస్ట్రార్ రాంబాబు సమక్షంలో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో సీఆర్డీఏ, బిట్స్ పిలానీ ప్రతినిధులు పాల్గొన్నారు.అమరావతి నూతన బిట్స్ పిలానీ క్యాంపస్‌లో 2027 నుంచి విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేలా పనులు వేగంగా పూర్తి చేయనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. దశల వారీగా 10 వేల మంది అభ్యసించేలా క్యాంపస్‌ను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. కాగా, క్యాంపస్ పనులను 3 దశల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక సాంకేతికతతో తీర్చిదిద్దుతామని చెప్పారు. తొలి దశలో రూ. 1000 కోట్లతో స్మార్ట్ భవనాలు, ఏఐ ఆధారిత సేవలు, ఆధునిక బోధనా పద్ధతులకు అవసరమైన, గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో పర్యావరణహితంగా నిర్మాణాలు ఉంటాయని తెలిపారు.కాగా, బిట్స్ పిలానీ వంటి ప్రముఖ విద్యా సంస్థ రాకతో.. అమరావతి ప్రాంతంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. నిర్మాణ, విద్యా రంగంలో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా మందడం, వెంకటపాలెం పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని అంటున్నారు. దాంతో పాటు రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం లభిస్తుందని అంచనాలు ఉన్నాయి. కాగా, అమరావతిలో ఇప్పటికే ఉన్న ఎస్ఆర్ఎం, వీఐటీ వంటి సంస్థలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. తాజాగా బిట్స్ పిలానీ రాకతో అమరావతి దేశంలోనే ఒక కీలక విద్యా హబ్‌గా మారుతోందని విశ్లేషకులు అంటున్నారు.విద్యా సంస్థలతో పాటు అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీ ఆవిష్కరణలకు కూడా అమరావతిని వేదిక చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా 2026 జూలై నాటికి దక్షిణాసియాలో మొట్టమొదటి, అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్.. 133 క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ కంప్యూటింగ్ సిస్టమ్-2ను ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో ఏపీ ప్రభుత్వం ఆవిష్కరించనుందని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఇది దేశంలో తొలి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్కు కేంద్రమని లోకేశ్ పేర్కొన్నారు. దీన్ని 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు దావోస్ ఆర్థిక సదస్సులో జరిగిన చర్చల్లో లోకేశ్ ప్రసంగించారు.

# ఆ ప్రభుత్వ అధికారి నియామకం చెల్లదు.. హైకోర్టు సంచలన తీర్పు, ఆ ఉత్తర్వులు రద్దు

అమరావతి : ఏపీ పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు నియామకంపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది.. ఆయన నియామకాన్ని రద్దు చేసింది. దామోదర్‌నాయుడు గతేడాది పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ పదవీ విరమణ చేయగా.. ఆ వెంటనే ప్రభుత్వం ఆయన్ను తిరిగి అదే పోస్టులో నియమించింది. ఈ నియామకంపై పలువురు ఉద్యోగ సంఘాల నేతలు హైకోర్టును ఆశ్రయించారు.. పిటిషనర్ల తరఫున లాయర్లు వాదనలు వినిపించగా.. విచారణ చేపట్టిన కోర్టు ఆయన నియామకాన్ని రద్దు చేసింది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వ అధికారి నియామకంపై సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వ గతేడాది ఆగస్టు 6న పశు సంవర్ధకశాఖ డైరెక్టర్‌గా డాక్టర్ టి దామోదరనాయుడిని పునర్ నియమించింది. అయితే ఏపీ ప్రభుత్వం దామోదరనాయుడి నియామకంపై జారీ చేసిన ఉత్తర్వుల్ని హైకోర్టు రద్దు చేసింది. ఈ నియామకం నిబంధనలకు విరుద్ధమంటూ తీర్పు ఇచ్చారు. దామోదర్‌నాయుడు పశు సంవర్ధకశాఖ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఏపీ ప్రభుత్వం పదవీ విరమణ చేసిన దామోదరనాయుడిని మళ్లీ అదే పోస్టులు నియమించింది. గతేడాది 6న ప్రభుత్వం జీవో నంబర్ 285ను జారీ చేసింది.దామోదరనాయుడి నియామకంపై ఏపీ హైకోర్టు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ నియామకాన్ని రద్దు చేయాలని ఏపీ పశుసంవర్ధక ఆఫీసర్స్ సర్వీసు అసోసియేషన్, ఏపీ పశుసంవర్ధక గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం, ఏపీ పశువైద్యుల అసిస్టెంట్ సర్జెన్స్ సర్వీసు అసోసియేషన్ అధ్యక్షులతో పాటుగా పశుసంవర్ధకశాఖ అదనపు డైరెక్టర్ కోరారు. పిటిషనర్ల తరఫున ఇద్దరు లాయర్లు వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం దామోదరనాయుడిని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా నియమించడం సరికాదని కోర్టులో వాదించారు. ఆయన నియామకంతో సీనియార్టీ ప్రకారం డైరెక్టర్ పోస్టుకు అర్హత ఉన్న అధికారులకు అన్యాయం జరుగుతుంది అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయనకు ఆ పోస్టు ఇచ్చారని కోర్టుకు తెలిపారు. ఈ వాదనల్ని విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్.. తీర్పును మాత్రం రిజర్వు చేశారు. తాజాగా పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా డాక్టర్




టి దామోదరనాయుడిని పునర్ నియామకాన్ని రద్దు చేస్తూ తీర్పును వెల్లడించారు.దామోదరనాయుడు గతేడాది జులై నెలలో పదవీ విరమణ చేశారు. అయితే ఆ వెంటనే ఆగస్టు 6న.. ఏపీ ప్రభుత్వం ఆయన్ను తిరిగి అదే పోస్టులు నియమించింది. ఏడాది పాటూ లేదా తిరిగి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఆయన పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే దామోదరనాయుడు పునర్ నియామకాన్ని సర్వీస్ పొడిగింపుగా గుర్తించమని.. ఉపాధి కల్పన కోసం చేపట్టే కొత్త నియామకంగా పరిగణిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పేదల సొంతింటి కల సాకారం.. సర్కార్ మరో కీలక నిర్ణయం

హైదరాబాద్: పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న సర్కార్.. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలోకి బదిలీ చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు తాజాగా జారీ అయ్యాయి.తెలంగాణలోని పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మక పథకాలు అమలు చేస్తోంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల గూడు కోసం రూ. 5 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. అన్ని నియోజకవర్గాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ఊపందుకుంది. మరో రెండు, మూడు నెలల్లో తొలిదశ ఇండ్ల అందుబాటులోకి రానున్నాయి. ఇక రాష్ట్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలపైనా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వివిధ ఇంజనీరింగ్ శాఖల పర్యవేక్షణలో ఉన్న అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను ఇక నుంచి తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలోకి బదిలీ చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ శుక్రవారం (జనవరి 30) ఉత్తర్వులు జారీ చేసింది.ఆయా డబుల్ బెడ్ రూం ఇండ్లను మరింత వేగంగా నిర్మాణాలు చేపట్టే విధంగా.. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా రేవంత్ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో ఎంఎస్ నంబర్ 5ను శుక్రవారం విడుదల చేశారు. గత ప్రభుత్వ హయంలో ఇతర ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించిన అన్ని డబుల్ బెడ్ రూం



ప్రాజెక్టులను తక్షణమే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో వెల్లడించారు.ఈ మేరకు అన్ని జిల్లాల్లో ఉన్న డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను ప్రస్తుత ఏజెన్సీల నుంచి సంబంధిత హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లకు ( పీడీలు) బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రాజెక్టులను బదిలీ చేసే బాధ్యతను జీహెచ్ఎంసీ కమిషనర్‌కు అప్పగించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పూర్తి, కేటాయింపు ప్రక్రియలో గతేడాది మార్చి 22న విడుదల చేసిన జీవో నంబర్ 33లోని పూర్తి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ ప్రక్రియపై తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటుగా జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## ఇక స్కూళ్లలోనే, పూర్తి ఉచితంగా.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి స్కూళ్లలోనే ఆధార్ సర్వీస్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులు ఆధార్ సెంటర్‌కు వెళ్లకుండా.. వారికి ప్రయాసలు తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. 5 నుంచి 15 ఏళ్ల వయసున్న విద్యార్థులకు మట్నదటి సారి అప్డేట్‌ను పూర్తి ఉచితంగా చేయనున్నారు.మనం ఏ సేవలు పొందాలన్నా ఆధార్ కార్డు ఉండాల్సిందే. ఆధార్ కార్డుదారులు ఏవైనా మార్పులు, చేర్పులు చేసుకోవాలంటే ఆధార్ కేంద్రాలకు వెళ్లి ముందుగానే తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అయా అక్కడ ఉండే క్యూ, పట్టే సమయం చికాకు తెప్పిస్తుంటుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు బిగ్ రిలీఫ్ ఇచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు ఆధార్ రిజిస్ట్రేషన్, అప్డేట్స్ కోసం ఇక నుంచి ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సిన పని లేదు. పాఠశాలల్లోనే ఆధార్ అప్డేట్ చేసుకోవచ్చు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో స్పెషల్ ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.అన్ని పాఠశాలల్లోనూ 5 నుంచి 15 ఏళ్ల వయసున్న విద్యార్థులు మొదటి ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ ఎలాంటి రుసు లేకుండా పూర్తిగా ఉచితంగా చేయనున్నారు. రెండవ బయోమెట్రిక్ అప్డేట్ కోసం మాత్రం రూ.125 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే ఇప్పటికే ఉన్న ఆధార్ కార్డులో ఏవైనా మార్పులు చేయాలనుకుంటే రూ.75 చెల్లించాలని అధికారులు తెలిపారు. ఈ స్పెషల్ ఆధార్ మొబైల్ క్యాంపులు ఎప్పుడు? ఏ స్కూల్లో ఉంటాయో? పూర్తి వివరాలు తెలుసుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారిని, మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు. కాగా, రేవంత్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తల్లిదండ్రులు, టీచర్ల సంఘాలు స్వాగతించారు. దీని ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు తప్పుతాయని అంటున్నారు.

**అందుబాటులోకి ఆధార్ యాప్..**

ఇక సరికొత్త ఆధార్ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల లాంచ్ చేసింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత ఈజీగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవచ్చు. అడ్రస్, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించారు. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను కూడా పంచుకోవచ్చు. ఎవరికైనా ఆధార్ షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా యాప్‌లో ఫీచర్లు తీసుకొచ్చారు. ఈ ప్రత్యేక యాప్ ద్వారా ఐదుగురి వరకు ప్రొఫైల్ వివరాలు క్రియేట్ చేసుకునే అవకాశం కల్పించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీ.. 'నో డ్యూ సర్టిఫికేట్' కోసం రూ.7.51 కోట్ల పన్ను చెల్లింపు

హైదరాబాద్:తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీ చేస్తున్న ఓ అభ్యర్థి 'నో డ్యూ సర్టిఫికేట్' కోసం రూ.7.51 కోట్ల పన్ను చెల్లింది. నిజామాబాద్ పట్టణం 19వ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థి శమంత పాత బకాయిలు మట్నత్తం క్లియర్ చేసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం పూర్తయింది. జనవరి 30 నామినేషన్లకు చివరి రోజు కావటంతో అన్ని ప్రధాన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. అయితే నామినేషన్ల సందర్భంగా పలు చోట్ల ఆసక్తికర ఘటనలు చోటు చేసుకున్నాయి. నిజామాబాద్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా బరిలో దిగిన ఓ అభ్యర్థి నో డ్యూ సర్టిఫికేట్ కోసం ఏకంగా రూ.7.51 కోట్ల ఆస్తి పన్ను చెల్లించాడు. అంత మట్నత్తంలో ఆస్తి పన్ను చెల్లించటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ నగరంలోని వంశీ హోటల్ యజమాని నరేందర్‌రెడ్డి భార్య కె.శమంత మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచారు. అధికార కాంగ్రెస్ నుంచి ఆమె 19వ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు చివరి రోజైన శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్ దాఖలు చేసేందుకు ఎలాంటి పన్నులు బాకీ లేమని తెలిపే 'నో డ్యూ సర్టిఫికెట్' అవసరమైంది. హోటల్ ప్రాపర్టీ ట్యాక్స్ పెండింగ్ బకాయి చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని నగరపాలక కమిషనర్ దిలీప్ కుమార్ స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా వంశీ హోటల్ ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించటం లేదు. 2009 నుంచి ఇప్పటివరకు రూ.8,16,61,254 కోట్ల పన్ను చెల్లించాల్సి ఉంది.ఇప్పటికే పలు దఫాల్లో రూ.64 లక్షలు ట్యాక్స్ చెల్లించారు. మరో రూ.7.51 కోట్లు చెల్లించాల్సి ఉంది. నామినేషన్ వేసేందుకు సర్టిఫికేట్ అవసరం కావటంతో ఆ మట్నత్తం చెల్లించేందుకు వంశీ హోటల్ యజమాని సిద్ధమయ్యారు. ఈ మేరకు రూ.7.51 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించి కె. శమంత 19వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మేయర్ పదవికి శమంత బరిలో ఉండడంతోనే ఇంత భారీ మొత్తం ట్యాక్స్ చెల్లించినట్లు నిజామాబాద్ పట్టణంలో జోరుగా చర్చ జరుగుతోంది.ఇక రాష్ట్ర వ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనుండగా.. మొత్తం 28,456 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్లు మట్నదలైన మట్నదటి రెండు రోజుల్లో 9,276 నామినేషన్లు రాగా.. చివరి రోజు మాత్రం రికార్డు స్థాయిలో 19,180 మంది నామపత్రాలు దాఖలు చేశారు. పలు చోట్ల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతల కుటుంబ సభ్యులు బరిలో నిలిచారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 11న జరగనుండగా.. ఫలితాలు 13న వెల్లడి కానున్నాయి.


## ఆ ప్రాంతంలో హైలెవల్ వంతెన.. అదొక్కటే మిగిలింది, ఇక సాఫీగా ప్రయాణం

హైదరాబాద్: వేములవాడ పట్టణ శివారు మల్లారం రోడ్డులోని లోలెవల్ వంతెన స్థానంలో హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తయింది. మూడేళ్ల క్రితం రూ.2.5 కోట్ల నిధులతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల ఆలస్యమైంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు వేగవంతమై, పది గ్రామాలకు చెందిన ప్రజల రాకపోకలు సులభతరం కానున్నాయి.తెలంగాణ ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఇప్పటికే కొత్త రహదారులు, పై వంతనెలు, హ్యామ్ రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచింది. పలు ప్రాంతాల్లో రోడ్లు అందుబాటులోకి రాగా.. తాజాగా కరీంనగర్ జిల్లా వేములవాడ పట్టణ శివారు మల్లారం రోడ్డులోని లోలెవల్ వంతెన అందుబాటులోకి వచ్చేందుకు సిద్ధమైంది. చాలా ఏళ్లుగా అష్టకష్టాలు పడిన ప్రజలకు హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తి కావడంతో ప్రయాణం సాఫీగా సాగనుంది. దాదాపు పది గ్రామాల ప్రజల రాకపోకలు మెరుగయ్యాయి. వంతెన నిర్మాణం పూర్తి కాగా.. ప్రస్తుతం తారు నిర్మాణం మిగిలి ఉంది. ఇదొక్కటి పూర్తయితే వంతెన నిర్మాణం సంపూర్ణం అవుతుందని తికారులు తెలిపారు.ఈ హైలెవల్ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం దాదాపు మూడేళ్ల క్రితం రూ.2.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో వంతెన నిర్మాణ పనులకు భూమి పూజ కూడా చేశారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో పనులు భూమిపూజ వరకే పరిమితమయ్యాయి. చాలా సార్లు ఈ సమస్యపై స్థానికులు అధికారులకు విన్నవించుకున్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి వంతెన పనులు మొదలు కావడానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో ఏడాది క్రితం వంతెన నిర్మాణ పనులను అర్‌అండ్‌అబీ అధికారులు చేపట్టారు. తాజాగా పనులు స్పీడ్‌గా జరగటంతో హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తయింది.కట్టుకాలువ చూడ్డానికి చిన్నదిగానే ఉన్నప్పటికీ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ



ఎత్తున వరద పోటెత్తుండటంతో అవతలి వైపు ఉన్న జయవరం, లింగంపల్లి, రాజ్‌నగర్, మల్లారం, హన్మాజీపేట, బొల్లారం, గ్రామాలతో పాటు కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, నిజామాబాద్ జిల్లా సిరికొండ వరకు వెళ్లే గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు చందుర్తి మండలంలోని ఎన్గల్, బండపల్లి వైపు వెళ్లే గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు పడేవారు. తాజాగా వంతెన నిర్మాణం పూర్తి కావడంతో ఇబ్బందులు తొలగాయి. ప్రస్తుతం తారు నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. కాంట్రాక్టర్‌తో మాట్లాడామని, తారు నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు.

## హైదరాబాద్ శివారులో దారుణం.. రైలు కిందపడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య




హైదరాబాద్:హైదరాబాద్ శివారులో విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. చర్లపల్లి- ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ట్రైన్ పట్టాలపై పడుకొని సూసైడ్ చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.హైదరాబాద్ శివారులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ట్రైన్ కింద పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. చర్లపల్లి- ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులను బోడుప్పల్‌కు చెందిన విజయశాంతి రెడ్డి, ఆమె ఇద్దరు పిల్లలు, విశాల్, చేతనరెడ్డిగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈమేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు ఆత్మహత్యలకు కారణమై ఉండొొచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. విజయశాంతి భర్త సురేందర్ రెడ్డి నెల్లూరులో ఉంటున్నట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.ఇక హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో విషాదకర ఘటన చోటు చేసుకుంది. బోండా గొంతులో ఇరుక్కొని ఊపిరాడక ఓ వ్యక్తి మృతి చెందాడు. రహ్మత్‌నగర్ ఎస్. పి. ఆర్ హిల్స్‌కి చెందిన దాసరి రమేష్ లారీ డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం అర్ధ రాత్రి ఒంటిగంట సమయంలో ఆకలిగా ఉండటంతో యూసుఫ్‌గూడ శ్రీకృష్ణదేవరాయ నగర్ సమీపంలోని ఓ టిఫిన్ సెంటర్ వద్దకు తినేందుకు వెళ్లాడు. అక్కడ బోండాలు ఆర్డర్ ఇచ్చి పక్కనే కూర్చుని తింటుండగా గొంతులో ఆకస్మాత్తుగా బోండా ఇరుక్కుంది.దీంతో ఊపిరాడక విలవిలలాడుతూ అక్కడే పడిపోయాడు. రాత్రి కావటంతో ఎవరూ గమనించలేదు. శుక్రవారం ఉదయం స్థానికులు విగతజీవిగా ఉన్న రమేష్‌ను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు వెళ్లి చూడగా.. రమేష్ మృతిచెంది ఉన్నాడు. సీసీ కెమెరాలో ఈ దృశ్యాలు కనిపించాయి. పోస్టుమార్టం నిమిత్తం రమేష్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బోండా గొంతులో ఇరుక్కోవటం వల్లే అతడు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో అతడి కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ స్ట్రాటజీ.. సీఎం రేవంత్ కీలక సూచనలు

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ మేరకు అమెరికా నుంచే సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించి ఇంఛార్జ్ మంత్రులకు కీలక ఆదేశాలిచ్చారు. 90 శాతం స్థానాలు గెలవాలని టార్గెట్ పెట్టారు. రెబల్స్ బెడద లేకుండా చూసుకోవాలని, టికెట్లు రాని వారికి భవిష్యత్తులో గుర్తింపు ఇస్తామని హామీ ఇవ్వాలని సూచించారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ పట్టణపోరులోనూ అదే రిపీట్ చేయాలనుకుంటుంది. ఈ మేరకు వ్యూహాలకు పదునుపెడుతోంది. తాజాగా..మున్సిపల్ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుండే సమీక్షా సమావేశం నిర్వహించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయగా అందులో సీఎం రేవంత్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.మున్సిపల్ ఎన్నికల నివేదికను మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికలపై సీఎం మంత్రులకు కీలక సూచనలు చేశారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 90శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని టార్గెట్ నిర్దేశించారు. ఎక్కడా కూడా రెబల్స్ బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రెబల్స్ బరిలో ఉంటే వారితో మాట్లాడని.. ఫిబ్రవరి 3న నామినేషన్లకు తుది గడువు ఉండటంతో ఆ లోపు వారితో విత్‌డ్రాలు చేయించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా రెబల్స్ పోటీలో ఉండొద్దని అలా ఉంటే.. పార్టీకి ప్రమాదమని హెచ్చరించారు. టికెట్లు రాని వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ అడంగా ఉంటుందని.. నాయకులకు తగిన ప్రతిఫలం దక్కుందని చెప్పారు.ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఫిబ్రవరి 11న మున్సిపల్



ఎన్నికలు జరననున్నాయి. ఫిబ్రవరి 13న కౌంటింగ్, ఫిభ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగనుంది. ఈ నెల 28న నామినేషన్ల ప్రక్రియ మొదలవ్వగా జనవరి 30న ముగిసింది. ఫిబ్రవరి 3న విత్ డ్రాలకు అవకాశం కల్పించగా.. చాలా చోట్ల రెబల్స్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలు, ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగానై పట్టునిలుపుకోవాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# The Pamban Bridge is a powerful testament to the spirit of a new India

This is the New India we live in today — an India that no longer apologises for its past, yet is boldly committed to progress, innovation, and forging meaningful connections with the modern world. In a monumental step towards engineering excellence and spiritual connectivity, Prime Minister Narendra Modi inaugurated the New Pamban Bridge in Rameswaram on the auspicious occasion of Ram Navami. This architectural marvel — the first vertical lift sea bridge in India — not only symbolises the seamless integration of tradition and technology but also stands as a proud testament to New India's relentless pursuit of innovation.The New Pamban Bridge, spanning 2.08 kilometres with 99 spans and a central vertical lift span of 72.5 metres, is a spectacular feat of modern engineering. With an investment of over Rs 550 crore, this bridge connects Rameswaram — an ancient pilgrimage site — to the Indian mainland.The vertical lift mechanism can raise the bridge deck up to 17 metres, allowing the passage of large ships. This capability positions India among a select group of nations with such advanced infrastructure. Equipped to handle dual railway tracks and designed with a special polysiloxane coating for long-term resilience against the corrosive marine environment, the New Pamban Bridge represents a blend of robust functionality and future-readiness.The original Pamban Bridge, built in 1914 by British engineers, served as a lifeline for over a century. It was a cantilever bridge featuring a Scherzer rolling lift mechanism that allowed ships to pass. Over time, marine corrosion and growing transportation needs highlighted the need for a stronger, smarter structure.In 2019, the Modi government approved the construction of this replacement, entrusting the project to Rail Vikas Nigam Limited (RVNL), a Navratna PSU under the Ministry of Railways.Now, the new structure stands not only as a replacement but as a remarkable upgrade — one that signals India's emergence as a global player in infrastructure development.Prime Minister Modi's inauguration of the New Pamban Bridge, coupled with the flagging off of the Rameswaram–Tambaram Express train, reflects a broader national narrative — one where development is deeply intertwined with cultural and spiritual heritage.On Ram Navami, as devotees across the country celebrated the birth of Lord Ram, the launch of this bridge served as a symbolic gesture: uniting devotion with dynamism, faith with functionality.Under Prime Minister Modi's leadership, India has been ticking off one technical milestone after another — be it the world's highest rail bridge in Jammu & Kashmir, the Atal Tunnel in Himachal Pradesh, or the rollout of Vande Bharat trains.The New Pamban Bridge joins this league of transformative infrastructure, reaffirming the nation's resolve to modernise without losing touch with its roots. The message is clear: New India is not just building bridges of steel and concrete; it is also building bridges of trust, tradition, and transformation. With every project, it is asserting its place on the global stage — not by imitating the West, but by setting its own benchmarks.As the sun rises over the sacred shores of Rameswaram, the New Pamban Bridge gleams not just as a symbol of connectivity, but as a beacon of a nation on the move — where devotion meets development, and where the future is already under construction.

# The unfinished journey of India–China relations

From the optimism of Panchsheel to the shadows of the 1962 war, the story of the Dragon and the Elephant is one of trust gained and lost, of cooperation in multilateral arenas, and of a shared yet often conflicting vision for Asia's futureThe relationship between India and China, two of the oldest civilisations in the world, has been a saga marked by both shared history and contentious moments. As the two nations now celebrate the Platinum Jubilee of their diplomatic ties, the journey of their complex relationship reveals a fascinating story of aspirations, trust, mistrust, and evolving geopolitical realities.When India and China first established diplomatic ties in 1950, it was a moment of promise. India was the first non-socialist country to formally recognise the People's Republic of China (PRC) following its establishment after a bloody civil war. India, under the leadership of Jawaharlal Nehru, was focused on promoting a vision of peaceful coexistence and non-alignment during the Cold War. Nehru saw a future where the two Asian giants could cooperate to achieve regional peace and stability. This vision was encapsulated in the Panchsheel Agreement signed in 1954, based on five guiding principles: respect for territorial integrity, mutual non-aggression, non-interference in each other's internal affairs, equality and mutual benefit, and peaceful coexistence.The relationship, however, was fraught with challenges from the start. China's refusal to honour the McMahon Line, which demarcated the border between Tibet and India, and its invasion of Tibet in 1950, created early tensions. India, under Nehru's leadership, viewed China's expansionist ambitions with increasing suspicion.The fact that India offered sanctuary to the Dalai Lama, Tibet's spiritual leader, following an uprising in Tibet in 1959, was seen by China as a direct affront to its sovereignty. Beijing accused India of meddling in its internal affairs, especially over the Tibet issue, and the relationship began to sour.Nehru, ever the optimist, sought to engage with China diplomatically. He believed that forging closer ties would help India address its security concerns and create a stable, peaceful environment in Asia.However, the signing of the Panchsheel Agreement in 1954 did not resolve the underlying issues. By the early 1960s, border skirmishes between Indian and Chinese forces were becoming increasingly frequent.The situation escalated in 1962, leading to the war that India would later describe as a crushing defeat. In just a matter of weeks, India lost over 3,000 soldiers and territory in Aksai Chin — an area China had already occupied by the time of the conflict. The defeat left deep scars in the Indian psyche and marked the lowest point in India–China relations. Over the years, both nations struggled to reconcile their differences. In the aftermath of the 1962 war, the relationship remained largely antagonistic for decades, with distrust growing over time. Even as the world around them shifted dramatically, with the Cold War coming to an end, the rise of globalisation, and China's economic liberalisation — India and China found themselves caught in the crosscurrents of global politics. China's increasing engagement with the West, especially the United States, was viewed with suspicion in India, especially as India cultivated deeper ties with the US in the 21st century. The early optimism of Panchsheel began to fade as both countries realised that their interests in Asia and on the global stage — were often at odds.In the 1980s, Prime Minister Rajiv Gandhi's visit to China in 1988 marked a thaw in bilateral relations. China's economic reforms under Deng Xiaoping were yielding positive results, and India, too, was opening up its economy. Gandhi, in his visit to China, reaffirmed India's stance on territorial integrity, especially over disputed areas like Aksai Chin.Despite the thaw, however, the spectre of the 1962 war continued to hover over the relationship, and issues such as the status of Tibet, the Dalai Lama, and China's growing influence in Asia remained unresolved. In the years that followed, both countries began to recognise the importance of cooperating in global forums. The rise of BRICS (Brazil, Russia, India, China, and South Africa) in the 2000s highlighted the growing significance of emerging economies on the global stage. Yet, even as China and India engaged in multilateral settings like BRICS and the Shanghai Cooperation Organisation (SCO), their bilateral ties were continually tested.For China, the SCO provided a platform to assert its leadership in Central Asia and, by extension, its influence over the Global South. For India, the organisation offered a way to engage with its neighbour while simultaneously countering China's growing assertiveness in the region. The SCO, however, could never completely shield the two nations from the larger geopolitical currents that often drove them apart.As China's economic power and military capabilities grew, India's strategic positioning within the global order became more important. China's Belt and Road Initiative (BRI) presented both opportunities and challenges for India. While China promised infrastructure investment across the developing world, including in South Asia, India expressed concerns over the so-called "debt-trap diplomacy" that came with these investments.India feared that Chinese loans to smaller countries could lead to unsustainable debt burdens, eventually giving China undue political leverage. India's concerns were particularly acute in Sri Lanka, Pakistan, and other neighbouring countries, where Chinese investments were seen as part of a broader strategic move to establish Chinese dominance in South Asia.The issue of the Dalai Lama continues to be a thorn in the side of Sino–Indian relations. For India, offering sanctuary to the Dalai Lama has been a symbol of its support for the Tibetan cause. For China, however, the Dalai Lama remains a figure of contention — seen as a challenge to its sovereignty over Tibet.In recent years, as India has taken a stronger stance on human rights and has deepened its strategic ties with the West, China has become increasingly critical of India's stance on Tibet and other issues.India's rising ties with the US have further complicated its relationship with China. The two countries' growing strategic partnership — especially in the context of the Indo–Pacific — has led to increasing tensions between Beijing and New Delhi. China's growing assertiveness in the South China Sea, its Belt and Road Initiative, and its growing military presence have placed India in a difficult position.Despite attempts at dialogue, there is an undeniable tension between India's desire for a more secure and independent global role and China's pursuit of regional and global dominance.In the past two decades, both India and China have had to grapple with the geopolitical realities of an interconnected world. India's participation in BRICS and the SCO, its deepening ties with the US, and its increasingly assertive stance in regional and global politics have put it at odds with China's ambitions. Meanwhile, China's global footprint has only expanded, further complicating bilateral ties.The Dragon and the Elephant, once bound by common aspirations of peace and prosperity, now find themselves facing a more competitive and uncertain future. As the two countries celebrate the Platinum Jubilee of their diplomatic ties, the relationship between India and China remains as complex as ever.While cooperation in multilateral forums like BRICS and SCO continues, unresolved issues, mincluding border disputes, the Tibet question, and the growing competition for global influence — continue to challenge the bilateral relationship.The journey of the Dragon and the Elephant is far from over, and it remains to be seen whether these two great nations can navigate their differences and work toward a future of peaceful coexistence or if history will continue to repeat itself.Yet, the geopolitical realities of the 21st century present an opportunity for these two giants, often described as the "Dragon" and the "Elephant", to transform their cooperation into a force capable of reshaping global power dynamics.As emerging economic powers, India and China have the potential to create a partnership that could challenge existing global structures and bring about a new era of economic collaboration, technological innovation, and global influence.The comparison to a "sleeping giant" is fitting in this context: just as China's rise was once predicted to "shake the world", the cooperation between India and China holds the potential to disrupt and transform the global order.If both nations can overcome their historical grievances and align their interests, their combined influence in global forums such as BRICS and the Shanghai Cooperation Organisation (SCO) could lead to an era where their collective strength could rival any other power bloc.The future of their relationship, while uncertain, offers a tantalising possibility: if the Dragon and the Elephant truly cooperate, they could shake the world in ways that extend far beyond their regional borders — creating a new, more balanced world order.




# The case for a new international communications framework

Institutions in 2025 are undergoing a deep shift, one that's not just structural but perceptual. It's not only about geopolitics or multilateral equations anymore; it's about how the narrative of power is built, sustained, and fought over. Power shifts are no longer isolated; they play out on backdrops that are curated with strategy, layered with intent, and fuelled by the urgency to dominate the narrative space. The flashpoints keep growing, and so does the pace.There is now a rising call, soft but persistent, for a global institutional framework that may help bring consistency to how the world communicates during geostrategic tension. It's not just about press releases or soundbites anymore. As crises multiply and conflicts evolve, a more permanent space to think, shape, and guide international messaging could prove invaluable. More and more, observers are asking: do we need a standing global body that can anchor communication strategy, information architecture, and perception management across borders?Because here's the truth, we're facing gaps. Not just gaps in infrastructure or intelligence, but in alignment; between message, medium, and messenger; between the event and its interpretation; between what's real and what's allowed to pass as real. In this chaos, perception turns volatile, and messaging becomes a battleground.Historically, conflict communication had a kind of order to it. It was ceremonial, visual, and symbolic — a white flag, a signed treaty, and messages delivered with intention and weight. Even in the Cold War, diplomacy expanded into media but still retained rhythm; grainy press visuals, state briefings, symbolic seating arrangements. It all meant something. It was slow but deliberate. Today, communication is loud, constant, and often borderless.Social media, livestreams, memes, reels, podcasts; everything's a potential weapon or a viral distortion. We've entered a space where information carries no shared watermark of authenticity. No one knows what's true anymore, and no one's bound by any common standard. And that's where the need for a structured, collaborative approach starts to feel less like a good idea and more like an eventual necessity.This is where the idea of a Framework for International Communications Collaboration comes in. Not a rigid authority, but a dynamic, evolving space; bringing together voices from across nations, with expertise in digital ethics, media regulation, information warfare, and communication law. Its job could be to gently lay the foundation for a shared protocol, something that may help fact-check at scale, design responsible crisis communication, and set broad contours for messaging ethics.We don't have to imagine it from scratch. We've seen glimpses already. India's WAVES 2025 global media summit was one such moment; it showed that when storytelling, technology, and tradition are placed on the same table, something extraordinary can happen. WAVES didn't just host dialogue, it sparked trust, layered complexity with hope, and created space for nations to be seen and heard on their terms. The same spirit can shape this proposed framework, one that is inclusive, future-facing, and fundamentally human.This framework, if realised, may align itself with values enshrined in the UN Charter and the Sustainable Development Goals. It could offer a moral compass, anchored in responsible communication, narrative equity, and truth as a shared global good.The guiding principles could be kept simple but strong: communication as a public good; universal access to factual, verified information; accountability in digital and emerging media; respect for cultural nuance and narrative diversity; and zero tolerance for misinformation warfare.The framework may also explore a visual authentication protocol, a watermark that confirms source credibility in real-time. A global fact-check network could be designed, powered by AI but human-led. It could supervise viral misinformation with urgency and care. Emergency communication standards may be developed for conflict, disaster, or humanitarian moments. Ethical audits for digital platforms may be introduced to assess intent and impact.Training simulations could be offered to media professionals, built on the immersive models showcased at WAVES 2025. There is also scope to set light-touch norms for responsible content creation, especially in fast-growing mediums like podcasts and independent storytelling. The idea isn't censorship, but curation; to create incentives for platforms that promote constructive storytelling and take accountability for harmful virality, while still respecting freedom of expression.Another critical dimension is balance. For decades, developing nations have been misrepresented or erased altogether in global news cycles. Western media bias isn't a conspiracy theory, it's a pattern.A framework like this could gently shift the scales. It could offer emerging nations a fairer chance at narrative sovereignty, allowing stories to be told by those who live them, not filtered through the lens of geopolitical power centres.To make it real, the process must start with a group of aligned nations. India may consider taking the lead, using the momentum and goodwill created by WAVES 2025. From there, regional dialogues could follow, supported by partnerships with global media alliances, tech platforms, AI councils, and institutions such as UNESCO, UNDP, and the G20. It doesn't have to be big on Day One; it just has to be sincere, strategic, and capable of growth.Eventually, the framework could grow into something treaty-backed. It could carry legal recognition, soft enforcement authority, and enough institutional weight to influence norms. That's the long game, not to police narratives, but to protect truth from being drowned out by volume, algorithms, or viral fear.Because today, warfare isn't just about weapons or borders. It's about timelines and trending hashtags; about distortion as a strategy. And in that kind of battlefield, the tools of storytelling can be as destructive, or redemptive, as anything else.India isn't just offering an idea here, it's offering a way forward; a path from noise to clarity, from suspicion to consensus. This framework may not fix everything, but it might just hold the line, one that keeps truth visible, dignity intact, and global dialogue possible in the face of chaos.

# Reimagining higher education


As we near the 100th year of independence, India stands on the cusp of a historic leap empowered by knowledge. What we need is an education system that not only trains the head and hands, but also inspires the heartAs India marches toward the centenary of its independence in 2047, the vision of Viksit Bharat — a self-reliant, inclusive, and developed nation — places education at the very heart of its transformation. Higher education is not merely an instrument for economic growth but a vehicle for intellectual evolution, cultural continuity, and moral clarity.It must not only equip youth with market-ready skills but also shape them into conscious citizens, ethical leaders, and visionary thinkers. The dream of a developed India extends far beyond infrastructure or GDP — it rests on harnessing the true wealth of the nation: its people. To unlock this potential, we need a complete reimagining of the spirit, structure, and purpose of education — an ecosystem that encourages critical thinking, creativity, life skills, global perspectives, and deeply rooted human values. A nation's future is scripted in its classrooms. For a country that boasts the world's largest youth population, education is not a sector — it is the soul of its progress. It bridges the gap between aspiration and achievement, between demographic potential and democratic excellence. As such, education must receive central focus in policy, investment, and innovation.While India's premier institutions are gaining global recognition, there remains an urgent need to universalise quality education, particularly in rural and underserved regions. The National Education Policy (NEP) 2020, with its goal to raise the Gross Enrollment Ratio (GER) to 50 per cent by 2035, marks a pivotal step. Yet access alone is not the destination; excellence must accompany expansion. Every learner, regardless of socioeconomic or geographic background, must have a genuine opportunity to realise their full potential. This demands a flexible and diverse academic architecture — undergraduate and postgraduate programmes that are adaptable, interdisciplinary, and outcome-oriented. The emphasis must shift from traditional, input-heavy models to a learner-centred framework focusing on real-world applicability, innovation, and holistic development. In today's knowledge-driven world, critical thinking is not a luxury — it is a necessity. Our education system must evolve from rote memorisation to nurturing analytical minds. Students should be encouraged not only to answer questions but to question answers. The university space must transform into a zone of inquiry, dialogue, and debate — where every discipline encourages exploration and dissent. Pedagogies must promote problem-solving, project-based learning, interdisciplinary research, and Socratic questioning. In such an environment, curiosity becomes the compass and imagination, the engine. True innovation arises when science intersects with ethics and when technology blends with aesthetics. Creativity, too, must be seen not as a niche skill, but as central to national progress. As India aspires to lead in start-ups and innovation, we must instill creative confidence in our students. Traditional classroom settings — characterised by one-way lectures and passive learning — are increasingly losing relevance for Gen Z learners. Today's students are disengaged by rigid formats and static curricula. Their dwindling attention spans demand immersive, skill-based, and participatory learning methods. Modern students thrive in experiential learning ecosystems — where they learn through case studies, simulations, field visits, internships, classroom debates, and hands-on projects. They connect better when presented with real-life scenarios before abstract theories. Institutions should champion flipped classrooms, technology-enabled learning, and hybrid pedagogies to replace conventional "chalk-and-talk" models. Resources and training for educators are crucial to foster such dynamic, engaging experiences. In an era of con-



stant disruption, technical prowess is necessary — but not sufficient. An educated individual must be equipped to navigate life with resilience, integrity, and empathy. Our higher education system must balance domain expertise with life literacy — the capacity to understand and manage one's emotions, collaborate effectively, and act responsibly. Skills like emotional intelligence, ethical reasoning, environmental stewardship, digital discipline, and financial literacy must be made integral to all curricula. These are no longer auxiliary competencies — they are foundational for individual well-being and societal harmony. One urgent area is mental health. With rising stress, anxiety, and burnout among students, institutions must foster cultures of psychological safety and mindfulness. Dedicated counselling services, well-being workshops, stress-management programs, and spaces for reflection are no longer optional — they are essential. Education must nourish not only sharp minds but also kind hearts.Equally crucial is the nurturing of human values. Qualities like vinay (humility), karuna (compassion), and seva bhav (a spirit of service) must be inculcated deeply. These values form the backbone of India's civilisational ethos. Consider the Sikh practice of Seva, or selfless service — reflected in community kitchens, grassroots outreach, and inclusive welfare. Such traditions teach us that true leadership lies not in control, but in service and humility. When students embody these values, they evolve from mere job seekers to nation builders. They become socially conscious, ethically grounded individuals who carry forward the spirit of India into every realm they enter.India's aspiration to become a $30 trillion economy by 2047 hinges on how well we prepare our youth. The future will be shaped by breakthroughs in AI, robotics, biotechnology, space exploration, climate innovation, and digital transformation. Higher education must align with this future. Our universities must become centres of innovation — housing incubation hubs, research parks, and start-up accelerators. Industry-academia collaboration is vital. Curricula must reflect market realities, emerging technologies, and skill gaps. Stackable degrees, modular learning, and certification programmes should empower students to learn, unlearn, and relearn across their lifetimes. Entrepreneurial thinking should be embedded within every discipline. Our aim must be to produce not just job seekers, but job creators. Government initiatives like the Anusandhan National Research Foundation and Startup India need to be amplified at the institutional level. Every college, every university must become a breeding ground for innovation and enterprise.Importantly, economic empowerment must be inclusive. Educational justice demands that all citizens — irrespective of caste, gender, location, or ability — have equal opportunities to thrive. Scholarships, digital equity programmes, mentorship, and special support for marginalised communities are essential pillars. As India embraces rapid technological change, we must also deepen our inner compass. Our curricula must prioritise not only breadth but depth, not only speed but reflection. Educational spaces should include zones for nature, meditation, contemplation, and ethical inquiry — alongside digital labs and high-speed connectivity.In the age of acceleration, character will be our greatest differentiator. Let us design education that helps young people live wisely, act compassionately, and create meaningfully. We must nurture a generation that is grounded in India's wisdom yet global in its outlook; technologically adept yet ethically anchored.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# టీమిండియాకు 'డబుల్' జాక్ పాట్.. ఆ ఇద్దరు స్టార్స్ వచ్చేస్తున్నారు!



టీ20 వరల్డ్ కప్ 2026 సమరానికి సమయం దగ్గరపడింది. టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి కేవలం వారం రోజుల సమయం మాత్రమే ఉన్న తరుణంలో టీమిండియాకు అదిరిపోయే న్యూస్ అందించింది. గాయాల కారణంగా జట్టుకు దూరమైన యువ ప్లేయర్లు తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్ మళ్లీ బ్యాట్, బాల్ పట్టేందుకు సిద్ధమైపోయారు. వీళ్లిద్దరూ వరల్డ్ కప్ టీమ్‌లో ఉండటం దాదాపు ఫిక్స్ అవ్వడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

తిలక్ వర్మ ఈజ్ బ్యాక్!

తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు ఇటీవల పొట్ట కండరాల గాయం అయ్యి సర్జరీ జరిగిన సంగతి తెలిసిందే. దాంతో బెంగళూరులోని ఎన్‌సీఏ (సీఓఈ)లో ఉండి కోలుకుంటున్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న చివరి రెండు టీ20ల్లో ఆయన ఆడతారని భావించినప్పటికీ.. ముందుజాగ్రత్తగా విశ్రాంతినిచ్చి శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకున్నారు. తిలక్ వర్మ పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. శుక్రవారం జరిగిన ఒక ప్రాక్టీస్ మ్యాచ్‌లో కూడా ఆయన పాల్గొన్నారు. ఫిబ్రవరి 3న ముంబైలో టీమిండియా జట్టుతోతిలక్ కలిసే అవకాశం ఉంది.

వాషింగ్టన్ సుందర్ పరిస్థితి ఏమిటి?

వాషింగ్టన్ సుందర్ అంటేనే పవర్ ప్లే స్పెషలిస్ట్. అయితే పక్కటెముకల గాయం వల్ల ఈ మధ్య ఇబ్బంది పడ్డాడు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. సుందర్ ఇప్పటికే బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలెట్టేశాడు. మరో రెండు రోజుల్లో బౌలింగ్ కూడా షురూ చేస్తాడు. టీమిండియా జట్టులో ఉన్న ఏకైక ప్రాపర్ ఆఫ్ స్పిన్నర్ ఇతనే! కుల్దీప్, వరుణ్ చక్రవర్తి ఉన్నా.. పవర్ ప్లేలో వికెట్లు తీయాలంటే సుందర్ ఉండాల్సిందే. అందుకే వాషింగ్టన్ సుందర్ కోలుకోవడానికి సమయం పట్టినా జట్టులోనే ఉంచాలని మేనేజ్మెంట్ నిర్ణయించింది.

వరల్డ్ కప్ ప్లాన్.. ఇక పాకిస్థాన్‌తో వేటే!

న్యూజిలాండ్‌తో సిరీస్ అవ్వగానే భారత జట్టు ముంబై వెళ్లనుంది. అక్కడ రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడి అసలైన సమరానికి రెడీ అవుతారు. ఫిబ్రవరి 7న అమెరికాతో జరిగే మ్యాచ్‌తో భారత్ తన ప్రపంచకప్ వేటను ప్రారంభిస్తుంది. ఒకవేళ వాషింగ్టన్ సుందర్ తొలి మ్యాచ్‌కు అందుబాటులో లేకపోయినా.. ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో జరిగే హై-వోల్టేజ్ మ్యాచ్ నాటికి ఆయన పూర్తి స్థాయిలో సిద్ధమవుతారని టీమ్ మేనేజ్మెంట్ నమ్మకంగా ఉంది. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లపై వాషింగ్టన్ సుందర్ పాత్ర అత్యంత కీలకం కానుంది.

# ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. స్టార్ పేసర్ దూరం!



టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియా జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆసీస్ స్టార్ పేసర్ ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి పూర్తిగా దూరమయ్యాడు. ప్యాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం పాకిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌కు కూడా ఆయన దూరంగా ఉన్నాడు. ఫిబ్రవరి 7 నాటికి కమిన్స్ కోలుకుంటాడని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఆశించినప్పటికీ.. వైద్య బృందం నివేదిక ప్రకారం కమిన్స్ ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. ప్రపంచకప్ వంటి కీలక టోర్నీలో రిస్క్ తీసుకోవడం ఇష్టం లేక, ఆయనకు విశ్రాంతినిస్తూ రిహాబిలిటేషన్‌కు పంపాలని బోర్డు నిర్ణయించింది.ప్యాట్ కమిన్స్ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ బెన్ ద్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నారు. బెన్ ద్వార్షుయిస్ బౌలింగ్‌తో పాటు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ కూడా చేయగలడు. అలాగే ఓపెనర్ మాథ్యూ షార్ట్ స్థానంలో మాథ్యూ రెన్షాను జట్టులోకి చేర్చారు. రెన్షా ఇటీవలే పాకిస్థాన్‌పై టీ20 అరంగేట్రం చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. కమిన్స్ లేకపోవడం కెప్టెన్ మిచెల్ మార్ష్‌కు పెద్ద సవాలే. ఎందుకంటే కమిన్స్ కేవలం బౌలర్ మాత్రమే కాదు, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును మానసికంగా బలోపేతం చేయగల అనుభవం ఆయనకు ఉంది.మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్లెట్, కూపర్ కాన్లీ, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ రెన్షా, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# చీరకట్టులో నడుము అందాలతో చక్కిలిగింతలు పెడుతున్న స్వయంభు బ్యూటీ!



గ్లామర్ తోనే కాదు చీర కట్టులో కూడా ఆడియన్స్ ను ఆకట్టుకోవచ్చు అని నిరూపిస్తున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో నభా నటేష్ కూడా ఒకరు. నిత్యం తన అందంతో ప్రేక్షకులలో గిలిగింతలు పెట్టే ఈ ముద్దుగుమ్మ.. మరోసారి చీరకట్టులో అందాలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా నడుము అందాలను చూపిస్తూ కుర్రకారు గుండెల్లో గుణపాలు దింపేసింది ఈ వయ్యారి. ఒకవైపు నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే. మరొకవైపు తన ప్రతిభతో అందరినీ ఉర్రూతలూగిస్తోంది. ప్రస్తుతం వరుస పెట్టి అవకాశాలు దూసుకుపోవడమే కాకుండా ఇంస్టాగ్రామ్ లో తన లుక్ తో రోజుకొక ఫోటో షేర్ చేస్తూ ఆశ్చర్యపరుస్తోంది.అందులో భాగంగానే తాజాగా చీరకట్టులో కనిపించింది . సూర్యుడి కిరణాలను ముఖానికి తగలకుండా చేతులు అడ్డుపెట్టుకుంటూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి. ఇందులో ఈమె అందాలు చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. క్రీమ్ అండ్ గోల్డ్ కాంబినేషన్ లో చెక్స్ తో కలగలిసిన ఈ కాటన్ చీర ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. దీనికి కాంబినేషన్లో వైట్ కలర్ బ్లౌజ్ ధరించిన ఈమె ఆ లుక్కుతో తన మేకోవర్ను పర్ఫెక్ట్ అని నిరూపించుకుంది. మొత్తానికైతే నభా నటేష్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.మరోవైపు నభా నటేష్ వరుస సినిమాలలో అవకాశాలు అందుకుంటుంది.. అందులో భాగంగానే తాజాగా ఈమె నిఖిల్ సరసన స్వయంభు సినిమాలో నటిస్తోంది. ఇందులో చాలా పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటిస్తూ.. ఈమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్ అనే సినిమాలో కూడా నటిస్తోంది . ఇందులో పార్వతీ పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియాగా వస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో నభా పాత్ర శక్తివంతమైన, రహస్యమైన అలాగే సాంప్రదాయ రూపాన్ని కలిగి ఉందని మేకర్స్ ప్రకటించడంతో ఈమె పాత్ర పై అంచనాలు పెరిగిపోయాయి.ఇకపోతే టైసన్ నాయుడు అనే సినిమాలో కూడా ఈమె అవకాశాన్ని అందుకుంది. ఇలా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోతున్న నభా నటేష్ ఈ సినిమాలతో మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఎందుకంటే గతంలో ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె.. ఆ తర్వాత డార్లింగ్, సోలో బ్రతికే సో బెటర్ , డిస్కో రాజా వంటి చిత్రాలు చేసింది. కానీ పెద్దగా గుర్తింపు రాలేదు. అందుకే సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ ముద్దుగుమ్మకు ఈ చిత్రాలు మంచి విజయాన్ని అందించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# సామ్ కొత్త మూవీ.. బిజినెస్ స్టార్ట్ అయిందా?



స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ మా ఇంటి బంగారం అప్పుడే ముందే ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఓ బేబీ తర్వాత దర్శకురాలు నందిని రెడ్డితో సమంత చేస్తున్న రెండో ప్రాజెక్ట్ కావడంతో ఆ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన టీజర్ తో ఆ హైప్ మరింత పెరిగింది.సమంత తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పై, భర్త రాజ్ నిడిమోరుతో కలిసి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ కు యాక్షన్ టచ్ కలిపిన కథతో సినిమా రూపొందుతున్నట్లు టీజర్ చూస్తే స్పష్టమవుతోంది. గ్లింప్స్ ప్రారంభంలో 'ఎట్లాగో ఇక్కడివరకు వచ్చినాం కదా.. ఉండిపోదాం' అనే సమంత డైలాగ్‌తో స్టోరీకి ఎమోషనల్ టోన్ సెట్ చేశారు.అత్తగారింట్లో కలిసిపోవడానికి ప్రయత్నించే అమాయక కోడలిగా కనిపించిన సమంత, ఒక్కసారిగా యాక్షన్ అవతార్ లో అదరగొట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చీరకట్టు, బొట్టు లుక్‌లో క్లాస్‌గా కనిపిస్తూనే, బస్‌లో ఫైట్ సీన్స్, ఇంట్లో యాక్షన్ ఎపిసోడ్స్ చేయడం ప్రేక్షకులను సర్ప్రైజ్ చేసింది. రెండు షేడ్స్ లో సమంత కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది.కథను రాజ్ నిడిమోరు, వసంత్ మరిగంటి అందించగా, సంగీతాన్ని సంతోష్ నారాయణన్ అందిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ క్రియేటర్ టీమ్ సపోర్ట్ ఉండటం కూడా సినిమాకు అదనపు బలం అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే టీజర్ కు ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి స్పందన రావడంతో సినిమా బిజినెస్ పై డిస్ట్రిబ్యూటర్ల దృష్టి పడింది. షూటింగ్ ఎంతవరకు పూర్తైందో తెలియకపోయినా, ప్రీ రిలీజ్ బిజినెస్ పై చర్చలు మొదలయ్యాయి.ప్రత్యేకంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల డిస్ట్రిబ్యూషన్ హక్కులు కోసం రీసెంట్ గా చర్చలు మొదలైనట్లు సమాచారం. ఆ రెండు ఏరియాలు కలిపి హక్కులకు నిర్మాతలు రూ.5 కోట్లకు పైగా కోట్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే కొంతమంది డిస్ట్రిబ్యూటర్లు చర్చలు కూడా ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఫైనల్ డీల్ త్వరలో క్లోజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.అదే విధంగా ప్రముఖ నిర్మాత సురేష్ బాబు మార్కెటింగ్ బాధ్యతలు తీసుకునే అవకాశముందనే వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. అదే జరిగితే సినిమా రేంజ్ మరింత పెరగడం ఖాయం అని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి సమంత సినిమా, నందిని రెడ్డి దర్శకత్వం, ఫ్యామిలీ ం యాక్షన్ కథ, టీజర్ కు వచ్చిన రెస్పాన్స్.. ఇవన్నీ కలిసి మా ఇంటి బంగారంపై రిలీజ్ కంటే ముందే మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇదే జోష్ కొనసాగితే బాక్సాఫీస్ దగ్గర కూడా సామ్ మరో హిట్ అందుకునే అవకాశం కనిపిస్తోంది.

# మెగాస్టార్ ఇంట్లో వాళ్లను కాదని మరీ..



సినిమా బావుంటే వాళ్లు స్టార్ హీరోలా, ఇప్పుడే ఎంట్రీ ఇచ్చిన కొత్త వాళ్లా అనేది పట్టించుకోకుండా వారిని ఇంటికి పిలిచి మరీ అభినందిస్తుంటారు మెగాస్టార్ చిరంజీవి. అలా ఆయన ఇప్పటికే వేరే వాళ్లు చేసిన ఎన్నో సినిమాలను చూసి, ఎంతో మందిని అభినందించిన సందర్భాలున్నాయి. కొన్ని సార్లు వారిని స్టేజ్ మీద అందరి ముందు అభినందిస్తే, మరికొన్ని సార్లు ఇన్‌డైరెక్ట్ గా అభినందిస్తూ వచ్చారు.ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టిని కూడా మెగాస్టార్ అలానే అభినందించినట్టు డైరెక్టర్ బాబీ వెల్లడించారు. నవీన్ చాలా ఎనర్జిటిక్ గా ఉంటాడని, ఈ జెనరేషన్ హీరోల్లో తనకు నచ్చే హీరో నవీన్ అని అన్నయ్య తనతో అన్నారని, ఈ విషయాన్ని డైరెక్ట్ గా చెప్పాలనే కారణంతోనే ఇప్పటివరకు నవీన్ కు కూడా చెప్పలేదని బాబీ చెప్పడంతో నవీన్ మురిసిపోయారు.అయితే నవీన్ ను, అతని యాక్టింగ్ ను, ఎనర్జీని మెగాస్టార్ పొగిడి ఉంటే ఎవరూ ఆశ్చర్యపోయేవారు కాదు కానీ ఏకంగా ఈ జెనరేషన్ లో వస్తున్న హీరోల్లో నవీన్ అంటే ఇష్టమని చెప్పడంతో అందరూ షాకవుతున్నారు. దానికి కారణాలు చాలానే ఉన్నాయి. మెగాస్టార్ ఫ్యామిలీలోనే ఈ జెనరేషన్ హీరోలు చాలా మంది ఉన్నారు. తనకు నచ్చిన వారిని తన ఫ్యామిలీ నుంచి కాకుండా బయట వారిని చెప్పడం అందరినీ ఆశ్యర్యపరిచింది.తన ఫ్యామిలీలోని హీరోలను కాదని మరీ ఇలా బయటి హీరోని తన ఫేవరెట్ హీరో అని చెప్పడం కొంచెం ఆశ్చర్యం కలిగించినప్పటికీ, నవీన్ టాలెంట్ ను చూసే ఆయన ఇలా చెప్పి ఉంటారని అందరూ భావిస్తున్నారు. గతంలో తన కంబ్యాక్ సినిమా ఖైదీ నెం.150 సినిమాతో పాటూ సంక్రాంతికి వచ్చిన శర్వానంద్ శతమానం భవతి హిట్ అయినప్పుడు కూడా మెగాస్టార్ ఇదే తరహాలో శర్వానంద్ ను అభినందించడమే కాకుండా, ఏకండా సక్సెస్ ఈవెంట్ కు చీఫ్ గెస్టుగా వెళ్లి చిత్ర యూనిట్ ను ఆశీర్వదించారు.ఇక అనగనగా ఒక రాజు విషయానికొస్తే నవీన్ పోలిశెట్టి హీరోగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా మారి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ సంక్రాంతి కానుకగా రిలీజై మంచి మౌత్ టాక్ తో సక్సెస్ ను అందుకుంది. ఈ సినిమాలో నవీన్ సెన్సాఫ్ హ్యూమర్, అతని కామెడీ విధానం, సినిమాను నవీన్ భుజాలపై మోసిన విధానం అందరినీ ఎంతగానో ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM